వైభవంగా శ్రీనివాస కల్యాణం



పూజల్లో మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

అబిడ్స్: ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో శ్రీనివాసుని కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీటీడీ, ఎగ్జిబిషన్ సొసైటీల ఆధ్వర్యంలో బుధవారం ఈ వేడుకలు వైభవోపేతంగా చేపట్టారు. వేంకటేశ్వర స్వామి భక్తి గీతాలు, భజనలతో వేడుకలు నిర్వహించారు. మంత్రి డి.శ్రీధర్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై కల్యాణ వేడుకల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఎగ్జిబిషన్ సొసైటీకి చెందిన ఉపాధ్యక్షులు వనం సత్యేందర్, కార్యదర్శి హన్మంతరావు, కోశాధికారి ఏనుగుల రాజేందర్ కుమార్, సొసైటీ సీనియర్ సభ్యులు ఆర్.సుఖేష్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రంగారెడ్డి, వనం వీరేందర్, సొసైటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే మజ్లిస్ ఎజెండా

గోల్కొండ: అధికారంతో నిమిత్తం లేకుండా ప్రజల సమస్యల పరిష్కారించడమే మజ్లిస్ పార్టీ ఎజెండాఅని ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ అన్నారు. బుధవారం ఆయన టోలిచౌకీ, కార్వాన్, లంగర్ హౌస్ తదితర డివిజన్ల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారికి దిశానిర్దేశం చేశారు. మజ్లిస్ ఏరియా కమిటీ ప్రతినిధులు ప్రతినిత్యం తమతమ పరిధిలోని ప్రజలను కలుసుకుంటూ ఆయా ప్రాంతాల్లో పర్యటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హారూన్‌ఫరాన్, హబీబ్, అలీముద్దీన్, జహంగీర్‌బేగ్ తదితరులున్నారు.

సెవెన్ టూంబ్స్‌లో క్లీన్ అండ్ గ్రీన్

గోల్కొండ: మెహిదీపట్నంలోని రక్షణ శాఖకు చెందిన బసంతర్ సెంటర్ ఆర్మీ జవాన్‌లు బుధవారం గోల్కొండ సమీపంలోని సెవెన్ టూంబ్స్‌లో క్లీన్ అండ్ గ్రీన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్ కమాండ్ ఆఫీసర్‌తో కలిసి ఆర్మీ జవాన్‌లు సెవెన్ టూంబ్స్‌లోని కుతుబ్‌షాహీ సమాధుల పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం వారు అక్కడ మొక్కలు నాటారు.

'లాడ్జ్ కీస్ 297'లో స్వాతంత్య్ర దినోత్సవం



సాక్షి, సిటీబ్యూరో: లాడ్జ్ కీస్ సంస్థ 297 శాఖలో ముందస్తుగా స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 'మానవ జాతీయ పతాకం'అనే ప్రత్యేకమైన థీమ్‌తో ఈ ఏడాది ముందుకొచ్చారు. సంస్థకు చెందిన 40 మంది త్రివర్ణపతాకం ప్రతిబింబించేలా వస్త్రాలు ధరించి మానవ పతాకంగా ఏర్పడ్డారు. బుధవారం ఉదయం గోషామహల్ బారాదరి మసోనిక్ భవనం ఇందుకు వేదికైంది. ఈ కార్యక్రమంలో లాడ్జ్ కీస్ అధ్యక్షుడు (వర్షిపుల్ మాస్టర్) రాధేశ్యామ్ తివారీ, సభ్యులు కల్పనా తివారీ, శ్లోక్ తివారీ, ప్రొద్దుటూరు వీరభద్రుడు, ప్రొద్దుటూరు సునీత, విజయ సారథి పాల్గొన్నారు.

భగత్ సింగ్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న శివకుమార్ యాదవ్, లక్ష్మీనారాయణ

జియాగూడ: భారత స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన అత్యంత ధైరశాలి విప్లవకారులలో షహీదే భగత్‌సింగ్ ఒకరని బీజేపీ కార్వాన్ నియోజకవర్గం కో కన్వీనర్ శివకుమార్‌యాదవ్, జియాగూడ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం అధిష్టానం పిలుపు మేరకు జియాగూడలోని భగత్‌సింగ్ చౌరస్తాలోని ఆయన విగ్రహాన్ని డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడు రాజ్‌పోల్ ఆధ్వర్యంలో శుద్ధి చేసి అభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేవైఎం ప్రధాన కార్యదర్శి దొర్తుల నరేష్, డివిజన్ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి గుర్రం శివ శంకర్, రాంకుమార్, సంతోష్ రేపాక, భాస్కర్ పాల్గొన్నారు.

క్విజ్ పోటీలతో మేధో సంపత్తి పెంపు



గన్‌ఫౌండ్రీ: విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేందుకు క్విజ్ పోటీలు దోహదపడుతాయని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ విభాగం అధ్యక్షుడు వి.రాజన్న తెలిపారు. బుధవారం కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. 55 పాఠశాలల నుంచి 400 మందికి పైగా విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..8వ తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థుల కోసం ఈ క్విజ్ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. టీసీఎస్ ఆధ్వర్యంలో ఇక నుంచి విద్యార్థులను ఆకట్టుకునే విధంగా కంప్యూటరింగ్‌లో పురోగతులు మరింత చేరువ చేసేలా నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్ స్కూల్, ఆగాఖాన్ అకాడమీ విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీసీఎస్ హైదరాబాద్ సెంటర్ హెడ్ చల్లానాథ్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

విజయనగర్‌కాలనీ: నిరుద్యోగులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి అధికారి అమర్లపూడి వందన అన్నారు. బుధవారం హైదరాబాద్ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళాకు వచ్చిన అభ్యర్థులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. జోషిత ఇన్ఫ్రా హౌసింగ్ కంపెనీతో పాటు పలు ఇతర సంస్థల్లోని ఉద్యోగాల భర్తీకి ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు హాజరై తమ విద్యార్హతకు తగిన ఉద్యోగాలను ఎంచుకున్నారు. అనివార్య కారణాల వల్ల బుధవారం ఇంటర్వ్యూలకు హాజరు కాలేనివారు వారం రోజుల్లోపు హైదరాబాద్ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో తమ బయోడాటా అందజేయాలన్నారు. వివరాలకు 98499 94111లో సంప్రదించవచ్చు.

పంద్రాగస్టు వేడుకలకు సర్వం సిద్ధం

- ఇప్పటికే హర్ ఘర్ తిరంగా అభియాన్ పేరుతో బీజేపీ ర్యాలీలు
- కీలకమైన అన్ని ప్రాంతాల్లో కొనసాగుతున్న పోలీసుల బందోబస్తు



చార్మినార్ వద్ద జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహిస్తున్న మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ

చార్మినార్: పంద్రాగస్టు వేడుకలకు పాతబస్తీ ముస్తాబైంది. పాత బస్తీలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు పాఠశాలలు సిద్ధమయ్యాయి. ఆయా బస్తీలలోని యువజన సంఘాలు, బస్తీ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాలు, పోలీసు సిబ్బంది, రాజకీయ పార్టీల నాయకులు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా తమ తమ బస్తీలు, కార్యాలయాల్లో మువ్వన్నెల త్రివర్ణ పతాకాలతో అలంకరించారు. ఇప్పటికే ఆయా పాఠశాలలలో విద్యార్థులకు నిర్వహించిన పలు సాంస్కృతిక, ఆటల పోటీల విజేతలకు బహుమతులను అందజేయనున్నారు. బీజేపీ ఆధ్వర్యంలో గత రెండు మూడు రోజులుగా హర్ ఘర్ తిరంగా అభియాన్ పేరుతో పాతబస్తీలోని పలు ప్రాంతాల నుంచి తిరంగా బైక్ ర్యాలీలను చార్మినార్ కట్టడం వరకు నిర్వహించి జాతీయ జెండాల ప్రదర్శన నిర్వహిస్తున్నారు.

పాతబస్తీలో గట్టి బందోబస్తు...

పాతబస్తీలోని చార్మినార్, మీర్‌చౌక్, ఛత్రినాక, ఫలక్‌నుమా, సంతోష్‌నగర్, చాంద్రాయణగుట్ట ఏసీపీలు సంబంధిత ఇన్‌స్పెక్టర్లతో ఇప్పటికే బందోబస్తును సమీక్షించారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా దక్షిణ మండలం పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు.

తిరంగా.. 'కోట' సిద్ధంగా..

గోల్కొండ: పంద్రాగస్టు వేడుకలకు గోల్కొండ కోట ముస్తాబైంది. గురువారం స్వాతంత్య్ర దిన వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇక్కడ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా పతాకావిష్కరణ వేదిక, వీవీపీల గ్యాలరీ ఏర్పాటు, ఎమ్మెల్యేలు, మంత్రుల కోసం వేసిన గ్యాలరీల పనులు పూర్తయ్యాయి. వేడుకలను తిలకించేందుకు గోల్కొండ కోటతో పాటు పరిసరాల్లో భారీ సైజు టీవీలు ఏర్పాటు చేశారు.

ట్రాఫిక్ మళ్లింపులు ఇలా..

గోల్కొండ కోటలో పంద్రాగస్టు వేడుకలు జరగనున్న నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపుతో పాటు వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాలు కేటాయించారు. రాందేవ్‌గూడ నుంచి గోల్కొండ వెళ్లే రోడ్డును సామాన్యులు వెళ్లడానికి అనుమతి ఉండదు. ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ రోడ్డుపై వాహనాలను అనుమతించరు. కోటకు వెళ్లడానికి 'ఎ' గోల్డ్, 'ఎ' వైట్, బి–బ్ల్యూ కారు పాస్ ఉన్న వారికి మాత్రమే రాందేవ్‌గూడ రోడ్డులో అనుమతి ఉంటుంది. పాసులు ఉన్న వారు సికింద్రాబాద్, బంజారాహిల్స్, మాసాబ్‌ట్యాంక్, మెహిదీపట్నం మీదుగా గోల్కొండ కోటకు వచ్చేవారు రేతిబౌలి, నానల్‌నగర్, లంగర్‌హౌజ్, టిప్పుఖాన్ బ్రిడ్జి మీదుగా రాందేవ్‌గూడ జంక్షన్‌కు రావాల్సి ఉంటుంది. 'ఎ' గోల్డ్ పాసులు ఉన్న వారు గోల్కొండ కోట మెయిన్ గేటు వద్ద కారు పార్కు చేయాలి, 'ఎ' వైట్ పాస్‌లు ఉన్న వారు గోల్కొండ బస్టాప్ వద్ద పార్కు చేయాలి, బి–బ్లూ పాసులు ఉన్న వారు గోల్కొండ రిసాలబజార్‌లోని ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో పార్కు చేయాలి. సీ గ్రీన్ పాసులు ఉన్న వారు సెవెన్ టూంబ్స్, బంజారి దర్వాజా మీదుగా ఒవైసీ గ్రౌండ్‌లో తమ వాహనాలను పార్కు చేయాలి. ఈ రెడ్ కారు పాసులు ఉన్న వారు షేక్‌పేట్ నాలా, సెవన్ టూంబ్స్ బంజారి దర్వాజా మీదుగా ప్రియదర్శిని స్కూల్ వద్ద ఆగాలి. సాధారణ ప్రజలు షేక్‌పేట్, టోలిచౌకీ మార్గాల నుంచి వచ్చే వారు సెవెన్ టూంబ్స్‌లో తమ వాహనాలను పార్కు చేయాలి. వేడుకల అనంతరం 'ఎ' గోల్డ్, 'ఎ' వైట్, బి బ్లూ కార్ల వారు మక్కై దర్వాజా రాందేవ్‌గూడ మీదుగా లంగర్‌హౌజ్ వైపు వెళ్లాలి. సి పాసుల వారు బడాబజార్, ఫతేదర్వాజా మీదుగా లంగర్‌హౌజ్ వైపు వెళ్లాలి. వాహనాల విండో స్క్రీన్ గ్లాస్‌పై ఎడమ వైపు పాసులను అతికించాలి.

జూనియర్ డాక్టర్ల సమ్మె

సుల్తాన్‌బజార్: కోల్‌కతాలోని పీజీ వైద్య విద్యార్థిని దారుణ హత్యకు నిరసనగా జూనియర్ డాక్టర్లు సమ్మెకు దిగారు. ఉస్మానియా, కోఠి ఈఎన్‌టీ, సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్లు సమ్మెకు దిగడంతో పాటు ఆయా దవాఖానాలలో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు లేకపోవడంతో ఓపీ సేవల కోసం వచ్చిన రోగులు ఇబ్బందులు పడ్డారు. అదేవిధంగా అందుబాటులో ఉన్న ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌లు, ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు, ఫ్యాకల్టీలు సైతం ఓపీలో రోగులకు వైద్య సేవలను అందించారు. కోఠిలోని ఈఎన్‌టీ ఆసుపత్రిలో ఉదయం 11.30 గంటలకు ఇతర జిల్లాల నుంచి వచ్చిన రోగులకు ఓపీ మూసివేయడంతో ఓపీ గేటుకు తాళం వేసి ఉండటంతో తీవ్ర నిరాశకు దిగారు. సిద్దిపేట, మేడ్చల్, నల్గొండ జిల్లాల నుంచి వచ్చిన రోగులకు జూడాల సమ్మె ఎఫెక్ట్ పడింది.



ఉచిత వైద్య శిబిరం

యాకుత్‌పురా: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ సూచించారు. మజ్లిస్ పార్టీ యాకుత్‌పురా నియోజకవర్గం ఆధ్వర్యంలో బుధవారం జవహర్‌నగర్ బస్తీ దవాఖానాలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ..వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

గౌలిపురా ఆలయానికి విరాళం



గౌలిపురా: గౌలిపురాలోని మహంకాళి మాతేశ్వరి భారతమాత ఆలయం, కోట మైసమ్మ ఆలయానికి బుధవారం సీనియర్ అడ్వొకేట్ బ్రహ్మదండీ రమేష్ అమ్మవారి ఆలయానికి రూ.1,11,116లను విరాళంగా అందజేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్మనీ కైలాష్ గంగపుత్ర సీనియర్ అడ్వొకేట్ బ్రహ్మదండీ రమేష్‌ను సత్కరించారు. ఆలయ ప్రధాన కార్యదర్శి ఎ.మధుసూదన్ గిరి, ఉపాధ్యక్షులు బి.వై.శ్రీకాంత్, కోశాధికారి బొడ్డు సాయిబాబా, సహాయ కోశాధికారి వై.రాజు, కార్యదర్శి రిషికేశ్ ఠాగూర్, దుర్గేశ్ గౌడ్, మురళీ దంపతులు, మహేశ్ పంతులు పాల్గొన్నారు.

సీఆర్‌పీఎఫ్ తిరంగా బైక్ ర్యాలీ



చార్మినార్ వద్ద సంబురాలలో పాల్గొన్న డీఐజీ ఉదయ్ భాస్కర్

చాంద్రాయణగుట్ట: 78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చాంద్రాయణగుట్టలోని సీఆర్‌పీఎఫ్ గ్రూప్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం తిరంగా బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని సీఆర్‌పీఎఫ్ డీఐజీ ఉదయ్ భాస్కర్ జెండా ఊపి ప్రారంభించారు. చాంద్రాయణగుట్ట నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ, ఫలక్‌నుమా, శంషీర్‌గంజ్, అలియాబాద్, లాల్‌దర్వాజా మోడ్, శాలిబండల మీదుగా చార్మినార్ కట్టడం వరకు చేరుకుంది. జవాన్లు బైక్‌లపై మువన్నెల జెండాను కట్టుకొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డీఐజీ ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ..భారతదేశ శాంతి, భద్రతలు కాపాడడంలో సీఆర్‌పీఎఫ్ ముందుంటుందన్నారు. చార్మినార్ వద్ద దేశ సమగ్ర సమైక్యత వాతావరణం కలిగి మినీ ఇండియాను తలపిస్తుందన్నారు. సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ ఓం హరి, డిప్యూటీ కమాండెంట్ ధృవ్ నారాయణ, ఇన్‌స్పెక్టర్ జి.కె.గుప్తా పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బోయిని దర్శన్ తదితరులు

జియాగూడ: సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ బోయిని దర్శన్ అన్నారు. బుధవారం దుర్గానగర్ భారత అభ్యుదయ ఉన్నత పాఠశాలలో హిందూ రాష్ట్ర సేనా జియాగూడ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ రామంతపూర్‌కు చెందిన డీకే ప్రభుత్వ హోమియోపతి హాస్పిటల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయూష్ ద్వారా మెగా హోమియో మెడికల్ క్యాంపు నిర్వహించారు. శిబిరంలో హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాకర్ బి.విజయ, సీనియర్ మెడికల్ ఆఫీసర్‌లు, డాక్టర్‌లు టి.మోహన్‌లాల్, కె.అన్నపూర్ణ దేవి, గణేష్‌కుమార్ రాథోడ్, హిందూ రాష్ట్ర సేనా ప్రతినిధులు అదిత్య సిరసత్, శక్తి సింగ్, వివేక్ జవాలే, వినాయక, శ్రీకర్ శర్మ, చంద్ర పాల్, వరుణ్‌రాజ్, డాక్టర్ అజయ్ కుమార్ పాల్గొన్నారు.

అధునాతన సాంకేతికతపై విద్యార్థులకు అవగాహన



గోల్కొండ: పాఠశాలల విద్యార్థుల కోసం తాము ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెనోర్‌షిప్‌పై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించామని ఏబీసీ జీఎన్ఐటీఎస్ సీఈఓ డాక్టర్ శాశ్వత్‌పాటక్ అన్నారు. బుధవారం షేక్‌పేట్‌లోని జి.నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెనోర్‌షిప్‌పై ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత ప్రభుత్వంచే ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. అధునాతన సాంకేతిక విషయాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. అనంతరం జీఎన్ఐటీఎస్‌లోని వివిధ శాఖల హెచ్‌వోడీలతో కలిసి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు కళాశాలలోని ల్యాబ్‌లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఐఅండ్ఐ డీన్ డాక్టర్ ఎన్.కల్యాణి, జీఎన్ఐటీఎస్ చైర్ పర్సన్ జి.శ్రీవిద్యారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యమివ్వాలి



అబిడ్స్: కాంగ్రెస్ పార్టీలో బడుగు, బలహీన వర్గాలకు నామినేటెడ్ పదవుల్లో అధిక ప్రాధాన్యమివ్వాలని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం గాంధీభవన్‌లోని గాంధీ విగ్రహానికి మెమోరాండం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులు బీసీలకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలన్నారు. త్వరలోనే పార్టీ అగ్రనేతలను ఢిల్లీలో కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాశం రాజేందర్‌యాదవ్, నర్సింగ్‌రావు, కృష్ణ, పోల్కం వినయ్‌రాజ్, ఆదిమూలం శంకర్, వెన్ను శివకుమార్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

దూద్‌బౌలి: ఒకే ప్రాంతంలో 20 ఏళ్లుగా కార్పొరేటర్‌గా కొనసాగుతూ స్థానిక ప్రజలకు ఉత్తమ సేవలను అందజేస్తున్న సున్నం రాజ్ మోహన్ అభినందనీయులని చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫీకర్ అలీ అన్నారు. పురానాపూల్ డివిజన్ మజ్లిస్ పార్టీ కార్పొరేటర్ రాజ్ మోహన్ జన్మదిన వేడుకలు పురానాపూల్‌లో ఘనంగా జరిగాయి. పత్తర్ గట్టి కార్పొరేటర్ సొహేల్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సృజనాత్మకతను అలవర్చుకోవాలి



గోల్కొండ: చిన్నతనం నుంచే విద్యార్థులు సృజనాత్మకతను అలవర్చుకోవాలని శ్రీ చైతన్య పాఠశాల మెహదీపట్నం జోన్ ఏజీఎం బి.కృష్ణ, ప్రిన్సిపాల్ ఎన్.స్వాతి పేర్కొన్నారు. నేడు స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మెహదీపట్నంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రాథమిక స్థాయి విద్యార్థులకు బుధవారం వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో దేశభక్తి పెంచడానికి ఫ్యాన్సీ డ్రెస్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, స్పీచ్, పెయింటింగ్, పాటలు, డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు నేడు బహుమతులు అందించనున్నారు. విద్యార్థుల స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏజీఎం బి.కృష్ణ, ప్రిన్సిపాల్ ఎన్.స్వాతి మాట్లాడుతూ..విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ఆర్ఐ హరికృష్ణ, డీన్ మల్లేశ్, ప్రైమరీ ఇంచార్జ్ షగుఫ్తా, కోఆర్డినేటర్ రవి కుమార్ పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆపాలి



సిటీ కోర్టులు: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఆపాలని నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాదులు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు కట్టుకొని రోడ్డుపైకి వచ్చి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బార్ కౌన్సిల్ ఫెడరేషన్ కార్యదర్శి, నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజావర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..బంగ్లాదేశ్‌లో విద్యార్థి ఉద్యమం మాటున అమాయకులైన మైనారిటీ హిందూలపై విచక్షణా రహితంగా దాడులు చేస్తున్నారన్నారు. నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీవీ శ్రీనాథ్, కమిటీ సభ్యులు, న్యాయవాదులు తిరుపతి వర్మ, బాల్‌రాజ్, భార్గవ్ రాం, వినోద్‌కుమార్, అమర్ గుప్తా, గంపా వెంకటేశం పాల్గొన్నారు.

జాతీయ జెండాల పంపిణీ



జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్న సోమరాజ్‌సింగ్

అబిడ్స్: గోషామహల్‌లోని గోడేకుబర్ ప్రాంతంలో జాతీయ జెండాలను గోషామహల్ బీజేపీ ఇన్‌చార్జి సోమరాజ్ సింగ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయత భావాలను పెంపొందించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామన్నారు. గోషామహల్ పరిసర ప్రాంతాల్లో జాతీయ జెండాల పంపిణీ చేపట్టారు.

క్రీడల అభివృద్ధికి కృషి



జియాగూడ: క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. బుధవారం ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు నేమూరి నవీన్ గౌడ్, జియాగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సహ కార్యదర్శి, గ్రేటర్ హైదరాబాద్ ఎంఎస్ రాజ్ ఠాకూర్ అన్న సైన్యం సహ కార్యదర్శి మహేష్‌బాబు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.